


నవభూమి

నల్లగొండ

అనుబంధం

17 ఫిబ్రవరి,2025 సోమవారం పేజీలు:2

www.epaper.navabhoomi.in


## గురుకుల పాఠశాలలోకి ప్రవేశించిన

# దుండగులు




**నల్గొండ నవభూమి :** దేశవ్యాప్తంగా మహిళలు, చిన్నారులకు రక్షణ లేకుండా పోతోంది. కామాంధులు అత్యాచారాలు, హత్యాచారాలతో రెచ్చిపోతున్నారు. ఎక్కడపడితే అక్కడ ఆడవారిపై లైంగిక దాడులకు తెగబడుతున్నారు. మరోవైపు ప్రేమోన్మాదులు సైతం రెచ్చిపోతున్నారు. ప్రేయసి దక్కకపోతే వారిపై కత్తులు, యాసిడ్‌తో దాడులు చేస్తున్నారు. నిలువునా ప్రాణాలు తీసేస్తూ తమ క్రూరత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇళ్లు, పాఠశాలలు కూడా వారికి రక్షణ కల్పించలేకపోతున్నాయి. ఉపాధ్యాయుల రూపంలోనూ కొంతమంది కామాంధులు తెగబడుతున్న ఘటనలు ఇప్పటికే అనేకం వెలుగులోకి వచ్చాయి. మరోవైపు రోడ్లు, బస్టాండ్లు, కళాశాలల వద్ద ఎక్కడ చూసినా ఆకతాయిలు రెచ్చిపోతున్నారు.తాజాగా అలాంటి ఘటనే ఒకటి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నల్గొండ జిల్లా దేవరకొండ గురుకుల బాలికల హాస్టల్‌లో ఆకతాయిలు రెచ్చిపోయారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో కొంతమంది యువకులు హాస్టల్ గోడ దూకడం తీవ్ర కలకలం రేపింది. అందరూ నిద్రిస్తుండగా ప్రవేశించిన దుండగులు మెల్లిగా పదో తరగతి బాలికలు నిద్రిస్తున్న గదుల్లోకి చొరబడ్డారు. ఎటువంటి అలకిడీ లేకుండా వారి వద్దకు వెళ్లారు. విద్యార్థినిలను అసభ్యంగా తాకేందుకు ప్రయత్నించారు. కామాంధులు ఓ విద్యార్థిని ఒంటిపై ఉన్న బట్టలు తీసేసేందుకు యత్నించారు. ఆమెకు కూడా తెలియకుండా బట్టలు విప్పే ప్రయత్నం చేశారు.కత్తెరతో బాలిక బట్టలు కత్తిరించడం మొదలుపెట్టారు. అయితే మెలకువ రావడంతో చిన్నారి గట్టిగా కేకలు వేసింది. దీంతో ఆకతాయిలంతా అక్కడ్నుంచి పరారయ్యారు. గుర్తుతెలియని వ్యక్తులు తమ గదుల్లోకి రావడంతో విద్యార్థినిలు ఒక్కసారిగా కేకలు పెట్టారు. భయంతో వణికిపోయారు. హాస్టల్ సిబ్బందికి విషయాన్ని తెలియజేశారు. అయితే కామాంధుల నుంచి రక్షణ కల్పించాలని, నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని బాలికలు కోరుతున్నారు. మరోసారి ఇంకెవ్వరూ రాకుండా హాస్టల్ చుట్టూ పటిష్ట ఏర్పాట్లు చేయాలని విద్యార్థినిలు కోరుతున్నారు.

## కేంద్ర ప్రభుత్వ 9బడ్జెట్‌కు నిరసనగా

# 18,19న నిరసనలు

### సిపిఎం నేతలు మల్లేష్, వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 16:–** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు నిరసనగా ఈనెల 18,19న మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ విషయంపై ప్రజలను చైతన్యపరిచేందుకు ఈనెల 18, 19న మండల స్థాయిలో ధర్నాలు నిర్వహించాలని కోరారు. తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు అన్ని రంగాలలో కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు మాత్రమే బడ్జెట్లో వరాలు కురిపించారని, దేశంలో అనేక రాష్ట్రాలు ఉన్నాయని, వాటి సంక్షేమం కోసం బడ్జెట్లో కేటాయింపులు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టేందుకు ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈనెల18న మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని ఈ నెల 19న నియోజవర్గ కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని కోరారు. 19న మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో జరిగే ధర్నాకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర? ఒన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పాదురీ శశిధర్రెడ్డి, వినోద్ నాయక్, రేమిడాల పరశు రాములు, రొండి శ్రీనివాస్, ఆయూబ్, నాయకులు తిరుపతి రామ్మూర్తి, దయానంద్, కరిమున్నిసా, కోడిరెక్క మల్లయ్య, పల్లా బిక్షం, గోవర్దనా, లక్ష్మీనారాయణ, వెంకట్ రెడ్డి, సైదానాయక్, రామారావు పాల్గొన్నారు



## పెండింగ్ స్కాలర్ షిప్ వెంటనే

# విడుదల చేయాలి

◆ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్




**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 16:–** విద్యార్థులకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని ముఖ్యఅతిథి ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదానాయక్ కోరారు. ఆదివారం జరిగిన ఎస్ఎఫ్ఐ మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని ఆశించిన విద్యార్థులకు ప్రభుత్వం నిరాశ చూపిందన్నారు. ఇప్పటికీ బకాయి ఉన్న 8,350 కోట్ల స్కాలర్ షిప్ రియంబర్స్మెంట్ లను ప్రభుత్వం విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందనీ విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం స్కాలర్ షిప్, రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా మహాసభలు ఈ నెల 19, 20న నల్లగొండ పట్టణంలో నిర్వహిస్తున్నారన్నారు. మహాసభలను అత్యంత జయప్రదం చేయడం కొరకు ఎస్ఎఫ్ఐ ప్రతి ఒక్క కార్యకర్త తమ సహాయశక్తుల మేరకు విజయవంతం చేయాలని కోరారు అనంతరం నూతన కమిటీని 11 మందితో ఎన్నుకున్నారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్, నాయకులు నాయకులు జగన్, మనీ, తరుణ్ కుమార్, ఈశ్వర్, కళ్యాణ్ పాల్గొన్నారు



## జెవివి వైద్య శిబిరంలో

# 260 మందికి ఉచిత మందుల పంపిణీ

# చిన్న గట్టు లింగమంతుల జాతర సందర్భంగా

## రాష్ట్ర స్థాయి రెండు పాల పండ్ల ఎడ్ల పందెలు ప్రారంభం

## ప్రారంభించిన టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి







**కోదాడ ఫిబ్రవరి16(నవభూమి ప్రతినిధి)** చిన్నగట్టు లింగమంతుల జాతర సందర్భంగా మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో రాష్ట్రస్థాయి రెండు పాల పండ్ల ఎడ్ల పందెలను టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కనగాల నాగేశ్వరరావు, కొనుగుంట్ల రవికుమార్, మల్లెల బ్రహ్మయ్య, తక్కెళ్ళపాడు సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాస రావులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యరమాల సుశీల బెంజిమాన్, మాజీ ఎంపీటీసీ క్రాంతి కుమార్, మాగంటి ముత్తయ్య, శరభయ్య, రంగారావు, మేకల ప్రతాప్, శ్రీను, గోపీనాథ్, కోళ్లూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ ప్రభావంతో మటన్ వైపు మళ్లిన మాంసాహార ప్రియులు

## మాంసం దుకాణంలో బారులు తీరిన వినియోగదారులు

**భూదాన్‌పోచంపల్లి నవభూమి** తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ ప్రభావంతో విపరీతంగా కోళ్లు మరణించడంతో దాని ప్రభావం కారణంగా ఆదివారం మాంసాహార ప్రియులు మటన్ దుకాణంలో బారులు తీరారు.ఈ నేపథ్యంలో చికెన్ దుకాణాలలో గిరాకు లేక వేలవేలపోయాయి.



# నూతన వస్త్ర అలంకరణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

## చిన్నారుల ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి నవభూమి** భూధాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆదివారం జిబిఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన టిఆర్ఎస్ పట్టణ నాయకులు చేరాల చిన్న నరసింహ మనవరాలు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి హాజరై సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో వీరితోపాటు పిఎసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, మండల ,పట్టణ శాఖ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, సీత వెంకటేష్, మాజీ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి యాదవ్, మాజీ ఎంపీపీ సారా సరస్వతి బాలయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి మల్లేష్ గౌడ్, నాయకులు నోముల మాధవరెడ్డి, చింత కింది కిరణ్, రామ సానిచంద్రశేఖర్ రెడ్డి, తంతరపల్లి వెంకటేష్ వంగూరి పెంటయ్య, జింకల యాదగిరి, సీత శ్రవణ్, నోముల ఉపేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# రామేశ్వర యాత్రకు బయలుదేరిన శివ స్వాములు

## రామేశ్వర యాత్రకు బయలుదేరుతున్న శివ స్వాములు

## శివ స్వాములకు అన్నదానం నిర్వహిస్తున్న మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి నవభూమి** భూదాన్ పోచంపల్లి మండలంలోని పంకమామిడి గ్రామంలో ఆదివారం గురుస్వామి సుర్వి సత్యనారాయణ ఆధ్వర్యంలో 50 మంది శివ స్వాములు స్థానిక రామాలయ దేవాలయంలో శివుడికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను నిర్వహించి అనంతరం ఇరములు కట్టుకొని రామేశ్వర జ్యోతిర్లింగ యాత్రకు బయలుదేరారు ఈ సందర్భంగా శివ స్వాముల తో పాటు భక్తులందరికీ సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు సురివి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం స్వాములు రామేశ్వర జ్యోతిర్లింగ యాత్రకు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో మల్లయ్య,,బొడిగ మల్లేశం, ఈరమల్ల యాదగిరి, మల్లేశం, పాలం వెంకటేష్ ,శివ స్వాములు రాజు, మల్లేష్, శివరాజు, దుర్గం బాలు, సతీష్, భాస్కర్, సాయి, భీమా, హేమంత్ శివ శేఖర్ చింటూ సతీష్, శ్రీను ,సాయి, వినయ్, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.







# మిర్యాలగూడ పట్టణంలో చక్కెర్లు కొట్టిన హెలికాప్టర్ డ్రోన్



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 15:-** మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో నక్ష కోసం రెండు రోజుల పాటు సాగిన సర్వే శనివారం సాయంత్రం ముగిసింది. పట్టణంలో హెలికాప్టర్ డ్రోన్ లు చక్కర్ల పై చక్కెర్లు కొట్టి నక్ష సిద్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్బన్ ల్యాండ్ రికార్డ్స్ నిర్వహించాలన్న లక్ష్యంతో రాష్ట్రంలో 10 మున్సిపాలిటీలు అందులో మిర్యాలగూడ ఒకటి ఉండటంతో తొలుత డిజిపిఎస్ సర్వే చేసి 3 భాగాలుగా విభజించి హెలికాప్టర్, డ్రోణేలతో శుక్ర, శనివారాల్లో నిర్వహించారు. శుక్రవారం, శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు నాలుగేసి హెలికోప్టర్, డ్రోన్ చక్కర్లు కొట్టాయి. తెలియని ఏమిటో అని ఆశ్చర్యంగా చూశారు. మొత్తం మీద సర్వే నంబర్లు, ఇంటి నంబర్ల మారనున్నాయి.

# జెవివి వైద్య శిబిరంలో 260 మందికి ఉచిత మందుల పంపిణీ



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 16:-** జన విజ్ఞాన వేదిక మిర్యాలగూడ ఆధ్వర్యంలో ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ గోపాలం శివన్నారాయణచే వైద్య శిబిరంలో 260 మంది రోగులను పరీక్షించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ శారీరక శ్రమ చేస్తూ ఆహారపు అలవాట్లను మార్చుకొని రోగం వచ్చినప్పుడు వైద్యుల సలహా మేరకు మందులు వాడుతూ ఆయు ప్రమాణాన్ని పెంచుకోవాలని డాక్టర్ గోపాలం శివన్నారాయణ అన్నారు. ఆదివారం స్థానిక నవజ్యోతి పాఠశాలలో ఆదివారం ఏర్పాటుచేసిన ఉచిత శిబిరానికి హాజరైన 260 మంది రోగులకు నాలుగు నెలలకు సరిపడా మందులను శాశ్వత దాతలైన పాదురు రామ్ సుశీల్రెడ్డి, ఏచూరి మురహరి, భాగ్యలక్ష్మి, సాదినేని శ్రీనివాస్ అందజేశారు. వైద్య శిబిరాలను పరిసర ప్రాంతాలలోని పేద రోగులు వినియోగించుకోవాలని జెవివి ప్రతినిధులు రమణారెడ్డి, సత్యనారాయణరావు తెలిపారు. శిబిరంలో కోమలి, శోభారాణి, మహిత, నసీమా, పావని, గౌతం, శ్రీనాథ్, రంగా, కృష్ణమూర్తి, కృష్ణారావు పాల్గొన్నారు. తదుపరి వైద్య శిబిరం జూన్ 15న నిర్వహింపబడునని తెలిపారు ఇటు శిబిరాన్ని అర్హులు ఉపయోగించుకోవాలని కోరారు.

# మోదీ, రాహుల్ గాంధీల కులం ఏమిటో తెలవాలంటే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టండి

## బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి లింగంగౌడ్



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 16:-** దేశ ప్రధాని నరేంద్ర మోడీ కన్వర్టెడ్ బీసీ అని కాంగ్రెస్ వారు అంటే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీది ఏ కులమో చెప్పాలని బిజెపి వారు అంటున్నారని, రెండు పార్టీ వాళ్లు ఒకరిపై ఒకరు సవాల్ విసురుకోవడం ఆపేసి నిజంగా దేశ ప్రజలకు వాస్తవాలు తెలవాలంటే కేంద్ర ప్రభుత్వం తక్షణమే అధికారికంగా దేశవ్యాప్తంగా కులగణన చేపడితే మోడీ, రాహుల్ గాంధీల కులమెంటో అధికారికంగా తెలుస్తుందని నిజంగా బిజెపి పార్టీకి రాహుల్ గాంధీ కులం ఏమిటో తెలుసుకోవాలంటే ఈ పని చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో అన్నారు. నిజంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బీసీలపై నిజంగా ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కృషి చేయాలని లింగంగౌడ్ కోరారు.